# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయిస్

బి.ఎస్.ఎన్.ఎల్. (రిజిష్టర్ నెం. 4906)

తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్.


సర్క్యులర్ నెం.19/2025

తేది. 03-07-2025

డియర్ కామ్రేడ్స్,

i) 3వ వేజ్ రివిజన్ కమిటి సమావేశము తేది. 30-06-2025 జరిగినది. దానిలోని ముఖ్య అంశాలు.

A) 2022 సం॥లో సూచించిన స్కేల్స్‌ను ఒప్పుకుంటామని మేనేజిమెంట్ కమిటీ తెలియజేసింది. కానీ యూనియన్ వాళ్ళు 2025 నాటి స్కేళ్ళను ఆమోదించాలని కోరగా, మేనేజిమెంట్ తిరస్కరించింది. దానికి కారణం స్కేళ్ళలో మినిమమ్, మాగ్జిమమ్‌లు ఎక్కువగా వుండుటచే పెన్షన్ కంట్రిబ్యూషన్ భారం బి.ఎస్.ఎన్.ఎల్.పై ఎక్కువగా వుంటుందని తెలియజేశారు. దీనిపై వాడి వేడిగా చర్చలు జరిగినవి. చివరగా స్కేల్స్‌లలో ఎక్కడైతే స్టాగ్నేషన్లు ఎక్కువగా వుంటాయో వాటిని పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. (B) 5% ఫిట్‌మెంట్‌పై మేనేజిమెంట్ మరియు యూనియన్లు దాదాపుగా ఏకాభిప్రాయంలో వున్నా దానిని పై అధికారులతో చర్చించి తెలియజేస్తామని మేనేజిమెంట్ తెలియజేసింది. (C) తదుపరి సమావేశము తేది. 14-07-2025 న జరుగును. దీని తర్వాత యూనియన్ నాయకులు డైరెక్టర్ హెచ్.ఆర్. గారిని కలిసి అన్ని విషయాలు వివరించారు. దానికి డైరెక్టర్ హెచ్.ఆర్. గారు, స్పందించి సంబంధిత అధికారులకు సూచన చేస్తూ యూనియన్ నాయకులు తెలియజేసిన సమస్యలను తొందరగా పరిష్కరించి వేజ్ అగ్రిమెంట్ చేయాలని తెలియజేశారు. కావున తేది. 14-07-2025 న జరుగు సమావేశము కీలకంగా మారనున్నది. మన నాయకులు కూడా అనవసరమైన రాద్ధాంతాలకు పోకుండా వేజ్ అగ్రిమెంట్ తొందరలో చేసుకుంటారని ఆశిద్దాం. ముఖ్యంగా ఈ సమావేశంలో జె.ఇ. స్కేళ్ళపై సుదీర్ఘ చర్చ జరిగింది ఇది వాస్తవం.

ii) మన కేంద్ర యూనియన్ 7వ వార్షిక సమావేశములో తేది. 23-08-2025 నుండి 26-08-2025 వరకు గుజరాత్ రాష్ట్రంలోని "**వడ్తాల్ దాం**" నగరములో జరుపుటకు ప్రయత్నాలు మొదలైనవి. దీనికి సంబంధించిన వివరాలు మన వెబ్‌సైట్‌లో వున్నవి. ముఖ్యంగా ఈ రాష్ట్రం చాలా పెద్దది. వడ్తాల్‌దాం నగరం నడియాడ్ జిల్లాలో వున్నది. ఇక్కడికి వచ్చు వారు ట్రైన్‌లో అయితే "**ఆనంద్**" రైల్వే స్టేషన్‌లో దిగాలి. ఇది వడ్తాల్ దాంకు 8 కి.మీ. దూరములో వున్నది. ఒక వేళ "**నడియాడ్**" స్టేషన్‌లో దిగితే 14 కి.మీ. దూరంలో వుంటుంది. విమానం ద్వారా వచ్చు వారు బరోడాలో దిగాలి, ఇది కొంచెం దగ్గరలో వుంటుంది. ఒక వేళ అహ్మదాబాద్‌లో దిగితే ఎక్కువ దూరంలో వుంటుంది. డెలిగేట్ ఫీస్ ఒకొరికి రూ. 2,500/-లుగా నిర్ణయించినారు. తేది. 23-08-2025న ఎస్.ఇ.సి. సమావేశము ఉంటుంది. కాన్ఫరెన్స్ మాత్రం తేది. 24-08-2025 న ప్రారంభమగును గుర్తించాలి. కావున మీ మీ స్టేషన్ల నుండి ఎంత మంది డెలిగేట్స్ వస్తున్నారో తొందరలో సర్కిల్ యూనియన్‌కు తెలియజేయాలి.

iii) మన సి.ఎం.డి. గారు తేది. 18-06-2025న హైదరాబాద్‌కు వచ్చినారు. వారిని యూనియన్ / అసోసియేషన్ నాయకులు కలిసి ఒక మెమోరాండంను ఇచ్చి, 3వ వేజ్ రివిజన్‌ను / పి.ఆర్.సి.ని తొందరలో సెటిల్ చేయాలని విజ్ఞప్తి చేశారు. దానికి వారు స్పందిస్తూ నవ్వి... ఊరుకున్నారు. ఎన్.ఎఫ్.టి.ఇ. నుండి కా॥ జి.కె. హనుమంతరావు ఎ.సి.ఎస్. కా॥ గీత డి.ఎస్. సర్కిల్ ఆఫీస్ గార్లు హాజరైనారు. వారికి సర్కిల్ యూనియన్ ధన్యవాదములు తెలియజేస్తున్నది.

iv) తేది. 01-07-2025 నుండి .6% ఐ.డి.ఎ. పెరిగింది. అంటే 26.5% + .6 - 27.1% ఐ.డి.ఎ. తేది. 01-07-2025 నుండి వస్తుంది.

v) తేది. 11-06-2025న హైదరాబాద్ జిల్లా 6 వ కార్యవర్గ సమావేశము యూనియన్ ఆఫీస్ ఆవరణలో కా॥ కృష్ణం రాజు గారి అధ్యక్షతన జరిగినది. ముందుగా కా॥ రాములు టి.టి. గారికి శ్రద్ధాంజలి తెలిపి సమావేశం మొదలు పెట్టారు. ఈ సమావేశాలకు సర్కిల్ అధ్యక్షులు కా॥ బి. సునిత, సర్కిల్ కార్యదర్శి, కా॥ పరంజ్యోతి, కా॥ సత్యనారాయణ (సర్కిల్ ఉపాధ్యక్షులు), కా॥ లక్ష్మయ్య, ఎ.సి.ఎస్., కా॥ పన్నాలాల్ ఎ.సి.ఎస్., కా॥వేణుగోపాల కృష్ణ, సర్కిల్ నిర్మాణ కార్యదర్శి గార్లు సర్కిల్ యూనియన్ తరవున హాజరైనారు. అన్ని బ్రాంచీల సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు హాజరైనారు.

కా॥ వి.కె. ముత్తు జిల్లా కార్యదర్శి గారు జిల్లాలో పరిష్కారమైన సమస్యలు మరియు జిల్లా నిర్మాణ సమస్యలపై సుదీర్ఘమైన వివరణ ఇచ్చారు. ఆ తరువాత కా॥ జంగారెడ్డి ఎ.టి.టి., కా॥ కె. శ్రీనివాస్ రెడ్డి టి.టి. కా॥ ఎం. శ్రీనివాస్ రెడ్డి టి.టి. మరియు కా॥ ఎం. రాజు టి.టి. గార్లకు అందరి తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఎందుకంటే పై తెలియజేసిన కామ్రేడ్లు జిల్లా యూనియన్‌కు సౌండ్ సిస్టమ్‌ను విరాళంగా ఇచ్చారు. వారికి సర్కిల్ యూనియన్ కూడా ధన్యవాదాలు తెలియజేసింది. ఆ తరువాత సభ ఆమోదముతో కా॥ ఎం. సీతారాం రెడ్డి ఎ.ఒ.ఎస్.(జి) గారిని జిల్లా నిర్మాణ కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది. అదే విధంగా ఈ మధ్యలో పదవీ విరమణ పొందిన కా॥ మాధవ్ సింగ్ మరియు కా॥ నరేందర్ గార్లను జిల్లా యూనియన్ శాలువలతో సత్కరించింది. ఈ సమావేశానికి వారి కుటుంబ సభ్యులు కూడా హాజరైనారు. ఆ తరువాత సర్కిల్ కార్యదర్శి గారు మాట్లాడుతూ, హైదరాబాద్ జిల్లా నాయకులకు మరియు కామ్రేడ్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎందుకనగా భారత దేశంలో ఏ జిల్లాలో కూడా ఇంత నిబద్ధతగా సమావేశములు జరపడం లేదు. ఎన్ని కష్టాలు వచ్చినా హైదరాబాద్ వారు సమావేశములు జరుపుటలో అందరి కంటే ముందున్నారు. మరో సారి వారికి విప్లవాభివందనాలు. వీటిని సజావుగా జరపడానికి సహకరించిన వారందరికి కూడా ధన్యవాదములు తెలియజేస్తున్నాను. జిల్లా నాయకులు మరియు సర్కిల్ అధ్యక్షులు ఎంత కష్టపడినా కొన్ని సమస్యలు పరిష్కరింపబడుట లేదు. దానికి మేనేజ్‌మెంట్ వైఖరి కారణం. సంవత్సరాల తరబడి కన్ఫర్మేషన్లు రావు, ఎన్.ఇ.పి.పి కేసులు పరిష్కరించదుట లేదు. ముఖ్యంగా కొందరు అధికారులు గ్రూప్ డి వారిని మరి చిన్న చూపుతో చూడడం సరికాదని తెలియచేశారు. కేసులు పరిష్కరించుటలో అధికారులు పక్షపాత వైఖరిని అవలంభించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలియజేశారు, ఇది మంచి పరిణామం కాదని కూడా తెలియజేశారు. వీటికి సంబంధించిన వివరాలు అన్నియూ పై అధికారుల దృష్టికి తీసుకువెళితే పెద్దగా మార్పు రావడం లేదు. ఒక వేళ న్యాయం జరగకుంటే వీధిలోనికి వెళ్ళడానికి సంకోచించమని తెలియజేశారు. కా॥ లక్ష్మయ్య గారి వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

vi) తేది. 14-06-2025న ఆదిలాబాద్ జిల్లా 10వ వార్షిక సమావేశము కా॥ సంజయ్ జె.ఇ. గారి అధ్యక్షతన చాలా హుందాగా జరిగింది. మొదట జండావందన కార్యక్రమం జరిగింది. కా॥ బి. సునిత సర్కిల్ అధ్యక్షులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, సర్కిల్ కార్యదర్శి గారు ఎన్.ఎఫ్.టి. జెండాను ఎగుర వేశారు. ఈ ప్రదేశమంతా కూడా ఎన్.ఎఫ్.టి.ఇ జండాలతో అలకరించబడినది. యూనియన్ ఆఫీస్ భవనాన్ని కా॥ బి. సునిత సర్కిల్ అధ్యక్షుల చేతుల మీదుగా ప్రారంభించడమైనది. దీపోత్సవ కార్యక్రమం నిర్వహించి కా॥ ఒ.పి. గుప్తా గారికి గణ నివాలులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పెన్షనర్స్ యూనియన్ నాయకులు, టి. దుర్గారావు ఎ.సి.ఎస్. /డి.ఎస్. ఖమ్మం, కా॥ చంద్రశేఖర్, డి.ఎస్. నిజామాగార్లతో సహా కా॥ సత్యనారాయణ, సర్కిల్ ఉపాధ్యక్షులు కూడా పాల్గొన్నారు. జిల్లా లోని మహిళా కార్మికులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. సభ ప్రారంభం కాగానే కా॥ గౌస్ జిల్లా కార్యదర్శి గారు సమర్పించిన నివేదిక మరియు జమాఖర్చుల నివేదికలను కూడా సభ ఆమోదించింది. ఈ సమావేశాలకు ఎ.ఐ.జి.ఇ. టి.ఒ.ఎ. జిల్లా అధ్యక్షులు కార్యదర్శి గార్లు హాజరై ప్రసంగించారు. అదే విధంగా కా॥ టి. దుర్గారావు, కా॥ చంద్రశేఖర్ గార్లు కూడా ప్రసంగించారు. సర్కిల్ అధ్యక్షులు మాట్లాడుతూ మనమందరము ఒకే తాటిపై వుండి ఎన్.ఎఫ్.టి.ఇ.ని ముందువరుసలో వుంచాలని కోరారు. ఆ తరువాత సర్కిల్ కార్యదర్శి మాట్లాడుతూ 3వ పేజ్ రివిజన్, స్టాగ్నేషన్ మరియు ప్రమోషన్ల గురించి వివరంగా తెలియజేశారు. అయినా సభ్యులలో అసంతృప్తి కనబడ్డది. దానికి కారణం 3వ పేజ్ రివిజన్ పరిష్కరింపబడక పోవుట అనేది సత్యం. ఆ తరువాత కా॥ సంజయ్, కా॥ గౌస్ గార్లు వచ్చిన అతిధులందరికీ శాలువలు, బ్యాగులు ఇచ్చి సత్కరించినారు. చివరిగా ఎన్నికలు జరగగా కా॥ సంజయ్ గార్లు అధ్యక్షులుగా, కా॥ గౌస్ గారు జిల్లా కార్యదర్శిగా కా॥ రమేష్ జిల్లా కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. జిల్లా కార్యదర్శి వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

భవదీయుడు,

విప్లవాభివందనములతో...

(కా॥ ఎ. రాజమౌళి)

సర్కిల్ కార్యదర్శి, ఎన్.ఎఫ్.టి.ఇ.తెలంగాణ

**ఎన్.ఎఫ్.టి.ఇ. జిందాబాద్ - కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి - లాంగ్ లివ్ బి.ఎస్.ఎన్.ఎల్.**